## గ్రహ బలాబలాలు

జూలై 2007 » కవితలు

రచన: నిడదవోలు మాలతి

సూర్యమాన గ్రహచారంలో
దలైలామా, అమెరికాఅధ్యక్షుడూ కేస్పీరియన్లు
ఉభయులకూ కేంద్రం ఆత్మ.
ఒకరికి ఆదర్శం ఆత్మావలోకనం
రెండోవారు చేస్తున్నారు ఆత్మప్రదక్షిణం
ఒకరికి ఆలంబన విశ్వమానవసౌభ్రాతృత్వం
రెండోవారికి విశ్వం సర్వస్వామ్యసంకలితం.
ధృవాంతరసీమలకు విస్తరిల్లిన
వారి తేజోపుంజాలు
మిరుమిట్లు గొల్పుతున్నాయి
కళ్లు బైర్లు కమ్ముతున్నాయి.
అలివికాని అంధకారంలో
మురికివాడలో నా ఇరుకుగదిలో
వెతుక్కుంటున్నాను
ఆల్చిప్పంత జాగాకోసం.
మూడోపాదం మోపనున్న వామనుడిలా.
నేను మూడో కేస్పీరియనుని.

### (ఒక అభిప్రాయం) మీ అభిప్రాయం తెలియచేయండి»

1. **J K Mohana Rao అభిప్రాయం:**

   July 5, 2007 10:59 am

   కవిత చాల బాగుంది. ఇందులో హ్యూమర్, సీరియస్నెస్ రెండూ ఉన్నాయి. అమెరికా దేశపు 25వ అధ్యక్షుడు మెకిన్లీ, టివీ స్టార్ ఓప్రాల పుట్టిన రోజే నా పుట్టినరోజు! నేనూ ఒకనాడు గొప్పవాడవుతాను తప్పకుండా! - మోహన